క్లుప్తంగా

రిమ్స్ అన్నపూర్ణ సేవకు విరాళం



విరాళం అందిస్తున్న దాతలు

శ్రీకాకుళం కల్చరల్: పట్టణంలోని హయాతినగరానికి చెందిన శిల్లా నారాయణమూర్తి, నాగరత్నల జ్ఞాపకార్థం వారి కుమారులు శిల్లా మన్మధరావు, నగేష్, కుమార్తెలు జి.భాగ్యలక్ష్మీ, పి.సునీతలు రిమ్స్ అన్నపూర్ణ నిత్య అన్నదాన పథకానికి రూ.10వేలు శనివారం విరాళంగా ఇచ్చారు. కార్యక్రమంలో పథకం కార్యదర్శి కిల్లాన ఫల్గుణరావు, సంఘం అధ్యక్షుడు గంగుల రమణబాబు, ఉపాధ్యక్షుడు సూర రామచంద్రరావు, జి.కృష్ణ, సుధాకరరావు, భాస్కరరావు, మోహన్‌రావు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు భవానీ



భవానీని అభినందిస్తున్న డి.ఆర్.వలస పాఠశాల ఉపాధ్యాయులు

జి.సిగడాం: డి.ఆర్.వలస జెడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థిని ఓ.భవాని రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైనట్టు పీడీ కొంచాడ బెనర్జీ శనివారం తెలిపారు. ఈనెల 29 నుంచి 31వ తేదీ వరకు పలనాడు జిల్లా నర్సరావుపేట డీఎస్‌ఏ స్టేడియంలో జరగనున్న పోటీల్లో రాష్ట్రజట్టు తరఫున భవానీ పాల్గొంటుందని చెప్పారు. విద్యార్థినిని ఎంపికపై ప్రధానోపాధ్యాయుడు కూర్మినాయుడు, పీడీ రాజ్యలక్ష్మి అభినందించారు.

జోరుగా కులగణన సర్వే



పెద్దలింగాలవలసలో సర్వే చేస్తున్న వెటర్నరీ అసిస్టెంట్ గోపాలకృష్ణ

ఎచ్చెర్ల: లావేరు మండలంలో కులగణన సర్వే జోరుగా జరుగుతోంది. వలంటీర్లు, సచివాలయం సిబ్బంది వారి పరిధిలోని ఇళ్లకు వెళ్లి సర్వేను చేసి వివరాలు అప్‌లోడ్ చేస్తున్నారు. పెద్దలింగాలవలస, చిన్నలింగాలవలస, పోతయ్యవలస, వెంకటాపురం తదితర గ్రామాల్లో సోమవారం సర్వేను చేపట్టారు.


ఎమ్మెల్యే పరామర్శ



పరామర్శలో కిరణ్‌కుమార్ తదితరులు

రణస్థలం: తెప్పలవలస పంచాయతీ మీసాలబడి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు మీసాల గాంధీ తండ్రి ఇటీవల మరణించారు. దీంతో అతని కుటుంబ సభ్యులను ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ శనివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు పరామర్శలో పార్టీ నాయకులు మహంతయ్య, బొమ్మలాట శ్రీరాములు, దన్నాన హరి, కొయ్యి సోములరెడ్డి ఉన్నారు.

మహిళా సంక్షేమానికే ప్రాధాన్యం



వెలుగు సిబ్బందికి దుస్తులు అందజేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: మహిళల సంక్షేమానికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కిరణ్‌కుమార్ తన సొంత నిధులతో సమకూర్చిన యూనిఫాంలను వెలుగు సిబ్బందికి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్సార్ చేయూత, అసరా వంటి పథకాల వలన మహిళలు ఎంతో ఆర్థికాభివృద్ధి సాధించారనే విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం వెంకటరత్నం, మండల మహిళా అధ్యక్షురాలు రామిశెట్టి లక్ష్మి, కొమ్ము కళావతి, పైడి శ్రీలత, మహిళ కోశాధికారి రాపర్తి ఈశ్వరమ్మ, సీసీలు, సీఎఫ్‌లు పాల్గొన్నారు.

నేడు తెలగ కుల ఆత్మగౌరవ పాదయాత్ర

ఇచ్ఛాపురం: తెలగ కుల ఆత్మగౌరవ పాదయాత్ర ఆదివారం ఇచ్ఛాపురం నుంచి ప్రారంభించనున్నట్లు తెలగకుల ఉత్తరాంధ్ర నాయకులు పల్లంటి వెంకటరామారావు తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ తెలగ కులస్తులకు బీసీ రిజర్వేషన్ల సాధనకు చేపట్టనున్న ఈ పాదయాత్రలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

వైఎస్సార్ సీపీ శ్రేణుల్లో.. ఉప్పొంగిన ఉత్సాహం

- బస్సుల్లో భారీగా తరలివెళ్లిన కార్యకర్తలు
- హోరెత్తిన జై జగన్ నినాదాలు



శ్రీకాకుళం రూరల్: పార్టీ శ్రేణులతో యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

శ్రీకాకుళం రూరల్: విశాఖ జిల్లా భీమిలి మండలం సంగివలస వద్ద శనివారం జరిగిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సభకు శ్రీకాకుళం, ఎచ్చెర్ల నియోజకవర్గాల నుంచి అశేషంగా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. రానున్న ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపేందుకు 'సిద్ధం' నినాదంతో బస్సుల్లో బయలుదేరారు. జయహో జగన్ నినాదాలతో జాతీయ రహదారి పొడవునా వైఎస్సార్‌సీపీ కార్యకర్తల కోలాహలంతో సందడిగా మారింది. శ్రీకాకుళం రూరల్ మండల పరిధిలోని సింగుపురం, బైరి, కరజాడ, రాగోలు, బైరివానిపేట, కిల్లిపాలెం తదితర గ్రామాలకు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు నేతృత్వంలో వివిధ వాహనాల్లో సభకు తరలివెళ్లారు.

– గార : సంగివలస సభకు గార మండలం నుంచి అధికసంఖ్యలో కార్యకర్తలు తరలివెళ్లారు. ఉదయం పదిగంటల నుంచే వాహనాల్లో బయల్దేరి సమావేశానికి హాజరయ్యారు. రానున్న ఎన్నికల్లో జగన్‌ను ముఖ్యమంత్రి చేద్దామంటూ నినాదాలు చేశారు.



శ్రీకాకుళం రూరల్: వాహనాలు ఎక్కేందుకు సిద్ధంగా ఉన్న వైఎస్సార్ సీపీ నాయకులు

ఎచ్చెర్ల క్యాంపస్:/ఎచ్చెర్ల: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గ పరిధి సంగివలస వద్ద శనివారం జరిగిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని 'సిద్ధం' సభకు స్వచ్ఛందంగా తరలివెళ్లాయి. ఎచ్చెర్ల, శ్రీకాకుళం నియోజకవర్గాల పరిధిలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు బస్సులు, ఆటోలు, కార్లలో ఉత్సాహంగా వెళ్లారు. బస్సులన్నీ కార్యకర్తలతో నిండుగా కనిపించాయి.



గార : గొంటి పంచాయతీ నుంచి బయల్దేరిన కార్యకర్తలు

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి తామంతా కృషిచేస్తామని ఈ సందర్భంగా కార్యకర్తలు చెప్పారు. ఎచ్చెర్ల, లావేరు మండలాల్లోని అన్ని గ్రామ సచివాలయాల నుంచి నాయకులు, ప్రజాప్రతినిధులు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, కార్యకర్తలు వెళ్లారు. ఫరీదుపేటలో సభకు వెళ్లిన బస్సును ఎంపీపీ మొదలవలస చిరంజీవి ప్రారంభించారు. మండల స్థాయి నాయకులు పర్యవేక్షించారు.

రణస్థలం నుంచి..

రణస్థలం: మండలంలోని 34 పంచాయతీల నుంచి భీమిలి సభకు పార్టీ శ్రేణులు తరలివెళ్లాయి. మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయం ఆవరణలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ జెండా ఊపి వాహనశ్రేణిని ప్రారంభించారు. జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, వైస్ ఎంపీపీ రాయపురెడ్డి భుజంగరావు, మండల నాయకులు మైలపల్లి కామరాజు, చిల్ల వెంకటరెడ్డి, లంకలపల్లి ప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, వలంటీర్లు, కార్యకర్తలు తరలివెళ్లారు.



ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేటలో బస్సును ప్రారంభిస్తున్న ఎంపీపీ చిరంజీవి



రణస్థలం: వాహనాలను ప్రారంభిస్తున్న సాయికుమార్

వెంకన్నకు విశేష పూజలు



మొండేటివీధిలో ప్రత్యేక అలంకరణలో స్వామివారు

శ్రీకాకుళం కల్చరల్: గుజరాతిపేటలో ఉత్తరాంధ్ర తిరుమల కొండగా పేరుగాంచిన నారాయణ తిరుమల వేంకటేశ్వరుని ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు గురుగుబెల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో అష్టోత్తర శతనామార్చనలు జరిగాయి. వేంకటరామానుజ సేవాదళం ఆధ్వర్యంలో సాహిహక విష్ణు సహస్రనామ పారాయణ నిర్వహించారు.

- చిన్నబజారులోని దూదివారి వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారిని పూలతో అలంకరించారు. అర్చకులు రేజేటి శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో అష్టోత్తర శతనామాలతో అర్చనలు చేశారు.
- మొండేటివీధిలోని వేంకటేశ్వర స్వామికి అర్చకులు పట్నాల రామకృష్ణ శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో సుప్రభాతసేవ, అష్టోత్తర శతనామార్చనలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణలు జరిగాయి.



నారాయణ తిరుమలలో పూజలందుకుంటున్న వెంకన్న



దూదివారి కోవెలలో పూలమాలలతో వేంకటేశ్వరస్వామి

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో సంఘ నాయకులు

జి.సిగడాం: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఏపీ సీపీఎస్‌ఈఏ జిల్లా గౌరవ అధ్యక్షుడు మక్క సురేష్‌కుమార్, జిల్లా కౌన్సిలర్ మొయ్యి జనార్దనరావు కోరారు. మండల కేంద్రంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. పాతపెన్షన్ విధానం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. మండలశాఖ అధ్యక్షుడు సామంతుల సత్యన్నారాయణ, సభ్యులు చీడి దాలిరాజు, బూరి అచ్యుతరావు, బెల్లాన చంద్రమౌళి, స్వాతి, శారద, ఉమా, దామోదరరావు, రామారావు ఉన్నారు.

బాబాజీరావు మృతికి సంతాపం



బాబాజీరావు

శ్రీకాకుళం రూరల్: మండల పరిధిలోని కళ్లేపల్లి గ్రామానికి చెందిన మండల మాజీ అధ్యక్షుడు మూకళ్ల బాబాజీరావు (80) శనివారం మృతి చెందారు. ఈయన ఏఎంసీ చైర్మన్ మూకళ్ల తాతబాబుకు సోదరుడు. ఈయన మృతి పట్ల మండల పార్టీ అధ్యక్షుడు చిట్టి జనార్దన్‌రావు, గార ఎంపీపీ గొండు రఘురామ్, తదితరులు సంతాపం తెలియజేశారు.

సెబ్ సీఐగా గోపాలకృష్ణ



గోపాలకృష్ణ

శ్రీకాకుళం క్రైమ్ : శ్రీకాకుళం స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఎం.వి.గోపాలకృష్ణ శనివారం విధుల్లో చేరారు. ఇప్పటి వరకు పనిచేసిన టి.నాగేశ్వరరావు అనకాపల్లికి బదిలీ అయ్యారు. గతంలో కడప, నగిరి, సంకిలి డిస్టిలరీ, పాలకొండల్లో పనిచేసి మన్యం జిల్లా ఇంటిలిజెన్సువింగ్ నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు.

జిల్లాస్థాయి పోటీల్లో సత్తాచాటాలి



క్రికెట్ క్రీడాకారులను అభినందిస్తున్న నాయకులు

కొత్తూరు: నియోజకవర్గస్థాయి 'ఆడుదాం–ఆంధ్రా' క్రీడా పోటీల్లో ప్రతిభకనబర్చి జిల్లాస్థాయికి ఎంపికైన క్రీడాకారులు అక్కడ కూడా సత్తాచాటి రాష్ట్రస్థాయి పోటీలకు దూసుకుపోవాలని నాయకులు అన్నారు. పాతపట్నం నియోజకవర్గస్థాయి పోటీల్లో భాగంగా మెళియాపుట్టి మండలం పెద్దమండి ఆశ్రమ పాఠశాల మైదానంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో కొత్తూరు మండలం కుంటిభద్ర గ్రామ సచివాలయం క్రికెట్ జట్టు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైంది. దీంతో కుంటిభద్ర గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ అగతమూడి పావని, పంచాయతీ కార్యదర్శి బట్టు, వైఎస్సార్‌సీపీ నాయకుడు అగతమూడి రంజిత్‌లు క్రీడాకారులను శనివారం అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడారంగానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. గ్రామీణ క్రీడాకారులు తమ ప్రతిభను కనబర్చేందుకు నిర్వహిస్తున్న 'ఆడుదాం–ఆంధ్రా'పోటీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీడీ ఆర్‌వీ రమణ

కొత్తూరు: రానున్న రోజుల్లో ప్రతిరైతు తమ భూమిలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పంటలను సాగు చేసేలా ప్రోత్సహించాలని ఐటీడీఏ ఎస్‌ఎఫ్‌ఏ ముసలయ్య, ఏపీడీ ఆర్‌వీ రమణ అన్నారు. స్థానిక ఎంఎంఎస్ భవనంలో కొత్తూరు వ్యవసాయ డివిజన్ పరిధిలోని సిబ్బందితో ప్రకృతి వ్యవసాయం సాగుపై శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాగు చేస్తున్న రైతులు పెరుగుతున్నప్పటికీ సాగువిస్తీర్ణం పెరగడం లేదన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఉన్న బీడు భూములను సాగులోకి తీసుకువచ్చేలా చూడాలన్నారు. గిరిజనులు ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేస్తున్న పసుపు, కందులు, ఫైనాపిల్‌లతో పాటు పలు పంటలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించాలని సూచించారు. ప్రాసెసింగ్ సెంటర్లు కావాల్సిన వ్యక్తులు ఏపీఎంలకు సంప్రదించాలని చెప్పారు. సమావేశంలో ప్రకృతి వ్యవసాయం స్థానిక సబ్ డివిజన్ మాస్టర్ ట్రైనీ ఎస్.సూర్యనారాయణ, ఎంపీఎం జనార్దనరావు, సీసీలుతో పాటు వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

ఆదివాసీ యోధుల చరిత్ర వెలికితీయాలి

పలాస: విస్మృతికి గురైన కళింగసీమ ఆదివాసీ యోధుల చరిత్రను వెలికితీయాలని రచయిత, పరిశోధకుడు బద్రి కూర్మారావు చెప్పారు. విజయనగరం కేంద్రీయ గిరిజన విద్యాలయంలో రెండు రోజుల పాటు జరిగిన రైటింగ్ ఆఫ్ ట్రైబల్ హిస్టరీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సెమినార్‌లో పలాస మండలం రంగోయి గ్రామానికి చెందిన బద్రి కూర్మారావు పాల్గొని పత్ర సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళింగసీమలో బ్రిటీషర్లను ఎదిరించి అసువులు బాసిన కొర్ర మల్లయ్య, తాత్రాజుల చరిత్ర ఇంతవరకు వెలుగులోకి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విజయనగరం కేంద్రీయ విద్యాలయానికి కొర్ర మల్లయ్య పేరు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. అండమాన్ జైలులో శిక్ష అనుభవించిన పండు పడాలు చరిత్ర కూడా వెలికితీయాలని కోరారు. అనంరం వైస్‌చాన్సలర్ ప్రొఫెషర్ కట్టమణి పత్ర సమర్పకులకు సర్టిఫికెట్లు అందజేశారు.



సర్టిఫికెట్ అందుకుంటున్న బద్రి కూర్మారావు

ఉల్లాసంగా ఆడుదాం-ఆంధ్రా పోటీలు

శ్రీకాకుళం న్యూకాలనీ/శ్రీకాకుళం రూరల్: ఆడుదాం అంధ్రనా పోటీలు ఆద్యంతం ఉల్లాసంగా.. ఉత్సాహంగా సాగుతున్నాయి. ఇప్పటికే సచివాలయ, మండల స్థాయి పోటీలు ముగిసిన విషయం తెలిసిందే. మూడో విడత దశలో నియోజకవర్గ స్థాయి పోటీలు జరుగుతున్నాయి. శ్రీకాకుళం నియోజకర్గస్థాయి పోటీలు శనివారం మొదలయ్యాయి. శ్రీకాకుళం నగరంలోని పలు మైదానాల్లో క్రికెట్(మెన్), వాలీబాల్(మెన్), ఖోఖో(మెన్), కబడ్డీ(ఉమెన్), బాడ్మింటన్ (డబుల్స్) క్రీడాంశాల్లో పోటీలు జరిగాయి. జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో డీఎస్‌డీవో డాక్టర్ కె.శ్రీధర్‌రావు పర్యవేక్షణలో జరుగుతున్న ఈ పోటీలను ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.సాంబమూర్తి, బి.మాధురి, ఎన్వీ రమణ, టి.పురుషోత్తం, ఆర్.సతీష్‌రాయుడు, ఎల్.ఢిల్లేశ్వరరావు, తిరుపతిరావు, సూరిబాబు, పలువురు పీడీలు, కోచ్‌లు పర్యవేక్షించారు.

విజేతలు వీరే..

- క్రికెట్ పురుషుల విభాగంలో రాగోలు–2 విజేతగా, బందరువానిపేట రన్నర్స్‌గా, గుడివీధి జట్టు తృతయ స్థానంలో నిలిచాయి.
- కబడ్డీ మహిళల విభాగంలో గార విజేతగా, పాత్రునివలస రన్నర్స్‌గా, పొన్నాం తృతీయ స్థానం సాధించాయి.
- వాలీబాల్ పురుషుల విభాగంలో అరసవల్లి వెలమవీధి విజేతగా, లంకాం రన్నర్స్‌గా, బందరువానిపేట తృతీయ స్థానంలో నిలిచాయి.
- ఖోఖో పురుషుల విభాగంలో తండ్యాం విజేతగా, శ్రీకూర్మం రన్నరప్‌గా, ఖాజీపేట తృతీయ స్థానంలో నిలిచాయి.



శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల మైదానంలో హోరాహోరీగా సాగుతున్న క్రికెట్ మ్యాచ్



శ్రీకాకుళం కోడిరామ్మూర్తి స్టేడియంలో ఉత్సాహంగా సాగుతున్న ఖోఖో పోటీలు



వాలీబాల్ విన్నర్స్‌గా నిలిచిన అరసవల్లి వెలమవీధి జట్టుతో నిర్వాహకులు, అంపైర్లు



క్రికెట్‌లో విన్నర్‌గా నిలిచిన రాగోలు జట్టు



ఖోఖో బాలికల విన్నర్‌గా నిలిచిన ఎస్ఎస్‌వలస జట్టు

విస్తారంగా రబీ పంటల సాగు



జొన్నవలసలో సాగులో ఉన్న చోడిచేను

ఆమదాలవలస రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో రబీ పంటలను రైతులు విస్తారంగా సాగు చేస్తున్నారు. రామచంద్రాపురం, జొన్నవలస, సైలాడ, దూసి, తమ్మయ్యపేట, కొత్తవలస, చీమలవలస గ్రామాల్లో రాగులు, మొక్కజొన్న, నువ్వుల పంటలను సాగుచేసే పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు. పంటలకు అనుకూలంగా కాలువల నుంచి నీటిని పుష్కలంగా విడుదల చేయడంతో పలు పంటలను సాగు చేస్తున్నట్లు రైతులు చెబుతున్నారు.

పరిమళించిన మానవత్వం

ఇచ్ఛాపురం: పట్టణంలోని రామలింగేశ్వరాలయం ఆవరణలో భిక్షాటన చేస్తూ జీవించిన సిబోకుమార్ బాబా అనే సాధువు శనివారం మృతిచెందడంతో స్థానిక యువత, హెచ్‌సీ రామారావు కలిసి సంప్రదాయబద్ధంగా దహన సంస్కారాలు పూర్తి చేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బి.జగన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్రకుమార్, రాజు, రంగా పాల్గొన్నారు.